తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం 17 జనవరి 2025 | పేజీలు : 08

## విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి పునాది పాఠశాల

- మొగిలిగిద్ద ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే శంకర్, ప్రొఫెసర్ హర గోపాల్
- 150 వసంతాల ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక
- సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి

2





# మాటు వేసి

## జంట హత్యల కేసులో ముగ్గురు హంతకులకు రిమాండ్

**రాజేంద్రనగర్, జనవరి16(జనం సాక్షి) :**
గండిపేట మండలం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో జరిగిన జంట హత్యల కేసులో ముగ్గురు నిందితులను నార్సింగ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. గురువారం రాజేంద్రనగర్ డిసిపి సి.హెచ్. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ది జిల్లాకు చెందిన రాహూల్ కుమార్ సాకేత్(26) డ్రైవర్ మృతి కొనసాగించేవాడు, రాజ్ కుమార్ సాకేత్(22), ఆఫీస్ బాయ్, సుఖేంద్ర కుమార్ సాకేత్(30) హౌస్ కీపర్, చత్తీస్గడ్ రాష్ట్రం ముంజెలి జిల్లాకు చెందిన అంకిత్ సాకేత్(25)లు వీరు నలుగురు స్నేహితులు. వీరంతా రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నాన్నక్రాం గూడ లో నివసిస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ది జిల్లాకు చెందిన బిందు(25) తన భర్త, ముగ్గురు బిడ్డలతో కలిసి వనస్థలిపురంలో ఉంటుంది. ఈమె సెక్స్ వర్కర్గా మారింది. అందరూ ఒకే రాష్ట్రం, ఒకే జిల్లాకు చెందిన వారు కావడంతో బిందు తన భర్త, ముగ్గురు బిడ్డలను వదిలేసి ఇదే నెల మొదటి వారంలో నానక్ రాం గూడకువచ్చి మృతుడు, హంతకులతో కలిసి ఉంటుంది. భర్త తన భార్య బిందు కనిపించడం లేదని వనస్థలిపురం పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. రాహూల్ కుమార్ సాకేత్ బిందుతో గడుపుతూ వీడియో తీసేందుకు ప్రయత్నించాడు. దీనికి ఆమె నిరాకరించింది. ఇదే విషయంను బిందు అంకిత్ సాకేత్కు చెప్పింది. అంకిత్ సాకేత్ యత్నించాడు. ఇందుకు ఆమె నిరాకరించింది. ఇదే విషయంను బిందు అంకిత్ సాకేత్కు చెప్పింది. అంకిత్ సాకేత్ రా బాహూల్ సాకేత్ను వీడియో ఎందుకు తీయాలని మహిళపై ఒత్తిడి తెచ్చావని, మరోమారు అలా చేయవద్దని వాచ్చరించాడు. ఇది అవమానంగా భావించిన రాహూల్ సాకేత్, అంకిత్ సాకేత్న చంపాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకు తన స్నేహితులైన రాజ్ కుమార్ సాకేత్, సుఖేంద్ర కుమార్ సాకేత్ల సహాయం తీసుకున్నాడు. ముందస్థు అచి పతకం ప్రకారం... బిందును రూ.4.వేలకు అంకిత్ సాకేత్ ద్వారానే బుక్ చేయించి, వారిద్దరిని తీసుకొని ఈ నెల 11.వ, తేదీన ఆటోలో రాహూల్, రాజ్ కుమార్, సుఖేంద్రలతో కలిసి గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామంలోని ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోకి వెళ్లారు. అక్కడ మహిళతో కలిసి సుఖేంద్ర కుమార్ గడిపేందుకు పక్కకు వెళ్లారు. అదే సమయంలో రాహూల్, రాజ్ కుమార్లు ఇద్దరూ కలిసి అంకిత్ సాకేత్పై కత్తితో దాడి చేసి, కింద పడేసి బండరాయితో మోదీ హతమార్చారు. ఈ దాడిలో వారిద్దరి చేతులకు కూడా గాయాలయ్యాయి. ఆ తరువాత 3. సుఖేంద్రను పక్కకు దరిపి బిందు తలపై బండరాయితో మోదీ అతి దారుణంగా హతమార్చారు. అనంతరం 12.వ, తేదీ తెల్లవారు ఝూమున ముగ్గురు హంతకులు కలిసి తమ స్వస్థలానికి బయలుదేరి వెళ్లారు. మృతదేహాలను నార్సింగి పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతదేహాల వద్ద లభించిన క్లూస్, ఫోన్కాల్స్ డేటా సీసీ పుటేజీల ఆధారంగా పోలీసులు నిందితులను గుర్తించారు. మధ్యప్రదేశ్కు వెళ్లి ముగ్గురు హంతకులను అరెస్టు కి చేసి, వారి వద్ద నుంచి మృతులిద్దరి ఫోన్లను స్వాధీనం చేసుకొని ముగ్గురు హంతకులను రిమాండ్ కు తరలించారు.

## పోక్సో కేసులో నిందితుడికి ఇరవై ఏళ్ల కఠిన కారాగార శిక్ష

మొయినాబాద్...



## 19న ఆర్టీఏ ఆఫీసులో వాహనాల వేలం

**తుర్కయంజాల్ జనవరి 16 (జనం సాక్షి) :**
వివిధ కారణాల వల్ల సీజ్ చేసిన వాహనాలను ఈ నెల 19న వేలం వేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీవో సుభాష్చంద్రారెడ్డి తెలిపారు. మన్నెగూడలోని ఇబ్రహీంపట్నం ఆర్టీఏ కార్యాలయంలో ఆదివారం రోజున ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వేలం పాట ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలంలో పాల్గొనవచ్చని ఆర్టీవో సూచించారు. వేలంలో పాల్గొనేవారు రూ.500 దరఖాస్తు రుసుము, రూ.2వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత

- క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి
- గ్రామ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**యాచారం, జనవరి 16(జనం సాక్షి) :**
ఉరుకులు, పరుగుల ప్రస్తుత సమాజంలో క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సీనియర్ క్రీడాకారులు జెనిగే శ్రీశైలం, బండి సర్దార్ అన్నారు. యాచారం మిగతా 2లో..



# విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి పునాది పాఠశాల

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి): విద్యార్థిని విద్యార్థుల అభివృద్ధికి పునాది పాఠశాల అని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.గురువారం రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో ఉన్న పాఠశాలకు ఈ సంవత్సరంతో 150 వసంతాలు పూర్తి కావడం జరుగుతున్న సందర్భంగా ఈ ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడించారు..షాద్ నగర్ నియోజక వర్గంలోని ఫరుక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని ఉన్నత పాఠశాల 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో జనవరి 31న నిర్వహించే ఉత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్నందున పూర్వ విద్యార్థులు,ప్రొఫెసర్ హర గోపాల్, షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ తో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి గురువారం పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామవాసి ప్రొఫెసర్ హర గోపాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి ఉత్సవాలకు ఆహ్వానించగా ముఖ్యమంత్రి అంగీకరించడం జరిగిందన్నారు.ఈ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అభివృద్ధికి పునాది అని పాఠశాలలో కావలసిన వసతులు,నూతన భవన నిర్మాణానికి రెండు రోజుల్లో అధికారుల బృందం స్థానిక ఆర్డీఓ ఆధ్వర్యంలో అన్ని వివరాలు సేకరించి కావలసిన పనులకు సంబంధించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.పాఠశాలలో సైన్స్ లాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ తదితర వసతులు ఏర్పాటుకు స్టేజ్ కన్సల్టెన్సీలను పిలిచి ప్రణాళిక సిద్ధం చేయడంతోపాటు,ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లేరని ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు ప్రస్తుతం పని చేస్తున్నారని తెలిపినందున వెంటనే మంచి చురుకైన పని తనం ఉన్న ప్రధానోపాధ్యాయుడిని నియమించవలసిందిగా అక్కడే ఉన్న డీఈవో ను ఆదేశించారు. జూనియర్ కళాశాలలో అటెండర్ లేరని తెలిపినందున వెంటనే రెండు రోజుల్లో కాలేజీకి అటెండరును నియమించాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో కావాల్సిన రోడ్లు డ్రైనేజీ పనులను ఆర్డీఓ ఆధ్వర్యంలో సంబంధిత పిఆర్ డిపార్ట్మెంట్ అధికారులు పనులు చేపట్టుటకు ముందస్తు అనుమతులు తీసుకుంటారని అన్నారు.ఆరోగ్యపరంగా గ్రామానికి సబ్ సెంటర్ ఏర్పాటు,నీటి వసతి ఏర్పాటు గురించి పూర్వ విద్యార్థులు అడిగిన విధంగా పాలమూరు రంగారెడ్డి ద్వారా నీటి సరఫరా గురించి ప్రయత్నం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా గ్రామానికి పాఠశాలకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మాట్లాడుతూ.. మొగిలిగిద్ద చరిత్రగలిగిన ఊరని,ఈ పాఠశాలలో మాజీ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు,గవర్నర్ సత్యనారాయణ రెడ్డి,ఉస్మానియా వీసి మల్లారెడ్డి, ప్రొఫెసర్ హర గోపాల్ లాంటి పెద్దలు చదివిన పాఠశాలకు ఎంతో విశిష్టత ఉందని, శేషజీవితంలో హరగోపాల్ లాంటి వారు సమాజ సేవ దృవ దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రిని ఈ పాఠశాల 150 సంవత్సరాల ఉత్సవాలకు తీసుకురావడం గర్వకారణం అని అన్నారు. గతంలో ఈ పాఠశాల సందర్శించినప్పుడు రోడ్డు ముందు కాంపౌండ్ వాళ్ళు, మహిళా ఉపాధ్యాయులను మరుగుదొడ్ల సౌకర్యం అడగానే కట్టించటం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి పాఠశాలకు రానున్నందున నా వంతు సహకారం ఉంటుందని, ఈ యొక్క పాఠశాలలను అభివృద్ధి చేయడంలో అన్ని వసతులు కల్పిస్తామని, ఈ ప్రాంతం విద్యార్థిని, విద్యార్థులకు ఇంజనీరింగ్ కళాశాల లేదని అందువల్ల కాలేజీ ఏర్పాటు చేయుటకు ముఖ్యమంత్రికి విన్నవించి ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ,,, తాను చదివిన పాఠశాల గ్రామంకు మేలు చేస్తే జీవితకాలం తృప్తి చాలా బాగుంటుందని అన్నారు.స్వాతంత్రం రాకముందే ప్రారంభమై న స్కూల్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉత్సవాలకు అంగీకరించ డం తనకు ఎంతగానో ఆనందంగా ఉందని, దీంతో ఈ గ్రామానికి పాఠశాల అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి పాల్గొనే సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, అధికారులరలతో కలిసి పరిశీలించడం జరిగింద న్నారు. ఈ సమావేశంలో డిఇఓ సుశిందర్ రావు,డిపిఓ సురేష్ మోహన్,ఆర్డీవో సరిత,పూర్వ విద్యార్థులు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# బంజారా భవన్ అభివృద్ధి చర్చ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కొడంగల్, జనవరి 16 (జనంసాక్షి) :** కొడంగల్ నియోజకవర్గంలో సేవాలాల్ బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి మీటింగ్ ఏర్పాటు చేశారు.శుక్రవారం జరగబోయే బంజారా భవన్ అభివృద్ధి కార్యక్రమాలపైన సేవాలాల్ ఉత్సవాల కార్యక్రమం చర్చ కార్యక్రమానికి గిరిజన సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కౌన్సిలర్ శంకర్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో సూర్య నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు దేశ నాయక్, శంకర్ నాయక్,మోతిలాల్, సుభాష్ , రాజు నాయక్ బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మేటిల్ల గ్రామ సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఇబ్రహీంపట్నం, జనవరి 16 (జనం సాక్షి)** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామపంచాయతీ అనుబంధ గ్రామము మేటిల్ల లో ఉన్నటువంటి సమస్యల గురించి 40 మంది గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను కలవడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేటిల్ల గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుంటి మహేందర్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మంకాల శేఖర్ రెడ్డి, నాయకులు నిరంజన్ రెడ్డి, పిట్టల యాదగిరి, ప్రభాకర్, పట్నం బీరప్ప, జంగయ్య, రాములు, అరవింద్, రంగారావు, నరసింహ్మ,, శంకర్, ఈశ్వర్ ,ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులేవి?

**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 16:** గ్రామాలు, మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పైస ఇవ్వలేదని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో రూ.కోటి 43 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలసి ఎంపీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఈటల మాట్లాడుతూ, ఏడాది పాలన పూర్తైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల అభివృద్ధికి నిధులు మంజూరు చేయ లేదని, దాంతో గ్రామాలు, పట్టణాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.కేంద్ర ప్రభుత్వం వైద్య, విద్య, వ్యవసాయం, పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు.సంక్షేమ, అభివృద్ధికి కేంద్రం ప్రభుత్వం కోట్ల రూపాయిలు మంజూరు చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ, గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయిలు కేటాయించిందని, నిధులు లేక అభివృద్ధి పనులు జరగడం లేదని, మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నారని అన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలు (మంచినీరు, డ్రైనేజ్, రోడ్ల నిర్మించాలని) పరిష్కరించాలని పలు కాలనీల ప్రజలు ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, కమిషనర్ భాస్కర్ రెడ్డి, డీఈ రఘు, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, లక్ష్మి వేణు, సరిత రమేశ్, కళావతి, కో-ఆప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, నాయకులు గూడూరు అంజన్న, సాయినాథ్ గౌడ్, శ్రీనివాస్, జగన్ మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అంజయ్య గౌడ్, పెంటయ్య గౌడ్, నర్సింహ గౌడ్, పరమేశ్, భాస్కర్ పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ప్రశాంతత

మండలంలోని నందివనపర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు శుక్రవారం తో విజయవంతంగా ముగిశాయి. హోరాహోరీగా సాగిన టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో బెంగాల్ టైగర్స్ జట్టు , రైజింగ్ స్టార్స్ జట్లు పాల్గొనగా బెంగాల్ టైగర్స్ జట్టు రైజింగ్ స్టార్స్ జట్టుపై సునాసాయంగా విజయం సాధించింది. విజేతలకు నగదుతో పాటుగా ట్రోఫీ అందించారు. టోర్నమెంట్ ప్రథమ బహుమతి జెనిగే శ్రీశైలం రూ. 15 వేలు, ద్వితీయ బహుమతి గ్రామ పోలీస్ ఆర్గనైజర్ టీమ్ రూ. 10 వేలు, తృతీయ బహుమతి బండి సర్దార్ రూ. 5 వేలు అందించారు. తృతీయ బహుమతి ఛాంపియన్స్ జట్టుకు వరించింది. ఈ సందర్భంగా జెనిగే శ్రీశైలం, బండి సర్దార్ మాట్లాడుతూ నిత్య వివిధ పని ఒత్తిడికి గురవుతున్న తరుణంలో కొంత సమయం క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యపరంగా ఎంతో దృఢంగా ఉంటామని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జే.రమేష్, కే. కృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, శ్రావణ్, మహేందర్ , జే. యాదగిరి గోరటి సత్యనారాయణ, నాగరాజు, గౌర శ్రీనివాస్, మొర్రి పాండు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం



**బొంరాస్ పేట, జనవరి 16 (జనం సాక్షి):** మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ శేరి రాజేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి సహకారంతో జూనియర్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలు గురువారం హట్టహసంగా ప్రారంభ మయ్యాయి. ఇరుజట్లు హోరా హోరుగా తలపడ్డాయి.

## రైతు భరోసా అమలుపై.. క్షేత్రస్థాయి అధికారులకు దిశా నిర్దేశం

### రేషన్ కార్డుల దరఖాస్తుల వెరిఫకేషన్ ప్రారంభం



**బొంరాస్ పేట, జనవరి 16 (జనం సాక్షి):** దుద్యాల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ కిషన్ నాయక్, వ్యవసాయ అధికారిని హిమబిందు ఆధ్వర్యంలో రైతు భరోసా అమలుపై క్షేత్రస్థాయిలో అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకం అమలుపై నిర్వహించే సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలో రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తు దారుల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వీరేష్ బాబు, ఆర్ఐ నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**శంకర్పల్లి జనవరి 16 (జనంసాక్షి) :** మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాల యాదయ్య. అనంతరం జనం సాక్షి క్యాలెండర్ ను గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడి గారి రాజశేఖర్ రెడ్డి తో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సాత ప్రవీణ్ కుమార్, గోపాల్ రెడ్డి, బొల్లారం వెంకటరెడ్డి, కావలి గోపాల్, పార్శిబాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి



**కొడంగల్, జనవరి 16 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని తహసిల్దార్ విజయకుమార్ అధికారులకు సూచించారు.గురువారం కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తించేలా చూడాలని ఆదేశించారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్



**బోడుప్పల్,(జనంసాక్షి)** :ఆర్టీసీ చెంగిచర్ల డిపో పరిధిలో నేడు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల నుండి సలహాలు, సూచనలు తెలియచేసేందుకు గాను డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నా రు. శుక్ర వారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు 78930 88433 నెంబర్‌కు ఫోన్ చేయాలని కోరారు. చెంగి చర్ల డిపో పరిధిలోని వివిధ రూట్లలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సూచనలు స్వీకరిస్తా మని ఆమె తెలిపారు. డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ప్రతి నెలా మూడో శు క్రవారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## హోట్టహసంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలు



**కేశంపేట్, జనవరి, 16 (జనంసాక్షి)** : మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రా మంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు బీస కరుణాకర్ రెడ్డి అధ్యర్యంలో ట్రాక్టర్‌ను రివర్స్‌లో నడిపే పోటీలను నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రైతు సంబరాలలో భాగ ంగా ట్రాక్టర్ రివర్స్ పోటీలను నిర్వహించినట్టు కరుణాకర్ రెడ్డి తెలిపారు. రివర్స్ పోటీలలో గెలుపొందిన మొదటి విజేత ఉడుతావత్ లచ్చిరాంకు బీస కరుణాకర్ రెడ్డి 5 వేల నగదును , రెండవ విజేత ఉడుతావత్ రవికి 3 వేల రూపాయల నగదును చిట్టి రెడ్డి రాంరెడ్డి, మూడవ విజేత కేతావత్ వెంకటేష్‌కు 15 వందల నగదును చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి అందించడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, నాయకులు చిట్టి రెడ్డి నరసిం హారెడ్డి, లాలమోని చంద్రయ్య, గుత్తి శేఖర్, లాలమోని రాఘవేందర్, బీస బుచ్చిరెడ్డి , నిరం జన్, ఖాజా, పోగుల నర్సింలు, కుమ్మరి శేఖర్, మహా లింగం , కందన కృష్ణ , కందన శివ య్య , పోగుల నరేష్, బెల్లం కుమార్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషిచేస్తా

◆ **చేవెళ్ల భాజపా అధ్యక్షుడు అత్తేల్లి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల,జనవరి 16 (జనంసాక్షి)** : భార తీయ జనతా పార్టీ బలోపేతానికి నిరం తరం కృషిచేస్తానని మండల అధ్యక్షు డు అత్తేల్లి అనంత్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల మండల అధ్యక్షులుగా నియమితులైన ఆయన మెదక్ ఎంపీ రఘు నందన్ రావు, చేవె ళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, బీజే పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జాల ప్రేమేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్ల ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి నిరంతరం పాటుపడాలని, అందరిని కలుపుకుని పార్టీ కోసం పని చేయాలని వారు అనంత్ రెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు శర్వాలింగం, మాజీ మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు, నాయకులు సామ మాణిక్య రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, శంకర్, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజయసింహారెడ్డి, బాల్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మచ్చందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి జైపాల్ రెడ్డికి ఘన నివాళులు



**కొడంగల్ ,జనవరి16(జనంసాక్షి)** :కొడంగల్ పట్టణ కేంద్రంలో నియోజకవర్గం సేవాలాల్ బంజారా ఉత్సవా కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత కేంద్ర మాజీ మంత్రివర్యులు జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా ఉత్సవ కమిటీ సభ్యులు కౌన్సిలర్ శంకర్ నాయిక్ ,రెడ్యా నాయక్, దత్తు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్య నాయక్, సేవాలాల్ బంజారా కొడంగల్ మండల కమిటీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,శంకర్ నాయక్, దేశ్య నాయక్ ,ఎంసీ డైరెక్టర్ సేవ్య నాయక్ ,సుభాష్ నాయుడు, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



కుల్కచర్ల, జనవరి 16 (జనంసాక్షి): ఎమ్మార్పీఎస్ కుల్కచర్ల మండల నూతన కమిటీ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్‌కు గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం దళిత సంఘాల నాయకులు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా..ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు మాదిగ మాట్లాడుతూ..పార్టీలను, వర్గాలను, సంఘాలను పక్కనపెట్టి జాతి కోసం అహర్నిశలుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల దళిత సంఘాల నాయకులు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ రావు, మండల కోశాధికారి శివ్వని చుక్క య్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, సలహాదారులు నాగని ఎల్లయ్య, బైండ్ల రాంచందర్, కామన్ పల్లి వెంకటయ్య, జెట్టిగళ్ల వెంకటయ్య,నాగని బిచ్చయ్య, దొమ్మ బాబాయ్య, దళిత సంఘం గ్రామ అధ్యక్షులు కర్రె నర్సింలు, సభ్యులు నాగని పాపయ్య,కొమ్ము ఆంజనేయులు, దప్పు శ్రీనివాస్,పోతగల వెంకట య్య, నాగని శ్రీనివాస్,సాలేటి అరుణ్, గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేకుల యాదయ్య,బైండ్ల బాబు, నాగని మహేష్,కొదూరిటీ భాను, కొమ్ము మురళి, కొమ్ము ప్రవీణ్, సాలెటి నరేష్, ఎండి ఆజం,శివ్వని బాబు,శివ్వని కృష్ణ, నాగని మురళి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 61ముద్దు.. ఆ పైనా వద్దు

◆ **ఉద్యోగుల రిటైర్ మెంట్ వయస్సును పెంచొద్దు** ◆ **ఫరూఖ్ నగర్ మండల టిఎస్ యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శుల డిమాండ్**





**షాద్‌నగర్, (జనంసాక్షి)** :ఉద్యోగుల రిటైర్మెంట్ వయసును పెంచవద్దని టీఎస్ యుటిఎఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) ఫరూఖ్ నగర్ మండల అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ బిజిలి సత్యం డిమాండ్ చేశారు వయసు పై బడుతున్న క్రమంలో ఉద్యోగులు అనేక రకాల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఇప్పటికే నిరుద్యోగ సమస్య వల్లన అనేకమంది యువత చెడు దారివైపు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని ఉన్న ఉద్యోగులకు రిటర్మెంట్ వయస్సును పెంచుకుంటూ పోతే నిరుద్యోగులకు చాలా నష్టం జరుగుతుందనీ రిటైర్ మెంట్ అయిన ఉద్యోగులకు వచ్చే ఆర్థిక ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డిఏ లను మెడికల్ బిల్స్‌ను (టీఎస్ జిఎల్ఐ) ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని అదేవి ధంగా రిటైర్ కాబోతున్న ఖాళీలను భర్తీ చేయాలనీ అన్నారు 317 జీవో వలన అనేక జిల్లాల్లో ఉద్యోగస్తులకు వివిధ పోస్టులకు ఖాళీలు లేకపోవడం వలన నిరుద్యోగులు గత డీఎస్సీలో మనస్థాపానికి గురైన రనీ అనేక జిల్లాలలో చాలా సర్వీస్ ఉన్న ఉద్యోగులను కేటాయిం చడం వల్లన ఆయా జిల్లాల్లో ఖాళీలు లేకపోవడం వలన నిరుద్యోగు లకు నష్టం జరుగుతున్నది కాబట్టి రిటైర్ మెంట్ కాబోతున్న ఉద్యోగు లలో ఖాళీలు నిరుద్యోగులకు వెంటనే డీఎస్సీని ప్రకటించి అన్ని ఖాళీలను చూపించి మెగా డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు..

# శంకర్పల్లి మున్సిపల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**శంకర్పల్లి, జనవరి 16(జనంసాక్షి)** :నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులను శంకుస్థాపన చేసిన చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే కాలే యాదయ్య.ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ. 32 కోట్ల 47 లక్షల రూపాయలతో నీటి సరఫరా అభివృద్ధి పనులను శంకుస్థాపన చేయడం శుభ పరిణామమని అంతేకాకుండా శంకర్పల్లి మరింత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అన్నారు. అంతేకాకుండా రాజకీయాలు చేయడం ఎలక్షన్ల వరకే పరిమితం. ప్రభుత్వాలు ఏవైనాప్పటికీ ప్రజలకు ఇచ్చి న హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో శంకర్పల్లి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి శంకర్పల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే దేయంగా పనిచే స్తామని ఈ సందర్భంగా అన్నారు.సీఎం కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధు సూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమా ర్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కాడి గారి రాజ శేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వాసుదేవ్ కన్నా, భయానంద్, దయాకర్ రెడ్డి, కాంగ్రెస్, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న విజయదుర్గ పొదుపు సంఘం

◆ **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి మహేందర్ రెడ్డి**



**తుర్కయంజాల్, జనవరి 16 (జనంసాక్షి)** :విజయదుర్గ పొదుపుసంఘం అంచెలంచెలుగా ఎదిగి వేల మంది సభ్యులు, కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం ఎంతో గర్వకారణమని ఆ సంఘం సీఈవో సంగీత అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీలో విజయదుర్గ పొదుపుసంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మర్రి మహేందర్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 14 మంది సభ్యులతో ప్రారంభమైన పొదుపు సంఘం నేడు ఈ స్థాయికి చేరడంలో సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. నెలకు కేవలం రూ.100 పొదుపుతో ఈ సంఘం నడుస్తోందన్నారు. అతి తక్కువ వడ్డీతో సభ్యులకు రూ.2లక్షల వరకు రుణాలు సంఘంలో అందిస్తుందని అన్నారు. సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. సభ్యులు చనిపోతే వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.సంఘ సభ్యుల నుండి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగిందని వారు తెలిపారు . కొత్తగా చేరే సభ్యులను మార్చి నుండి తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయదుర్గ పొదుపు సంఘం అధ్యక్షుడు గోదాసు భద్రయ్య, కార్యదర్శి ఆదిమూలం వెంకటాచారి, కోశాధికారి రాణి, సభ్యులు వట్నాల ధనుంజయగౌడ్, పొట్ల జంగయ్యగౌడ్, అంజమ్మ, పండాల కుమార్‌గౌడ్, పల్స హారిక, రాజుగౌడ్, గానుగు యాదగిరి, డిల్లి జగన్, పల్లె కుమార్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలు

- మళ్లీ ఉర్సునాటికి జెపి దర్గా రూపురేఖలు మారుస్తాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని హాజరు





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16 (జనంసాక్షి):**మళ్లీ వచ్చే ఉర్సునాటికి దర్గా రూపురేఖలు మారుస్తాం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శం కర్ అన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని హజరత్ జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాలను రాష్ట్ర వక్ఫోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుసేనితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో గంధోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. హజరత్ జహంగీర్ పీర్ బురాన్ పీర్ బాబాలకు గంధంతో అభిషేకించారు. వందలాదిగా జనాలు గంధోత్సవానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకప్పుడు దర్గాలొ తమ చిన్నప్పుడు కందూరు పేరిట న్యాజ్ చేసేవారమని వివరించారు. జహంగీర్ పీర్ దర్గాను నమ్ముకున్నందుకు తాను బాగుపడ్డానని నేడు ఈ స్థితిలో ఉండడానికి కారణం బాబా కారణం అని అన్నారు. నమ్ముకున్న దైవం మనల్ని ఎప్పుడూ ఉన్నతంగా ఉంచుతుందని భక్తిశ్రద్ధలతో నమ్మితే చాలని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక దర్గా అభివృద్ధి పై గొప్పలు చెప్పనని అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటిసి మామిడి శ్యామ్ సుందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందే మోహన్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,సయ్యద్ సాదిక్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,మహమ్మద్ ఇబ్రహీం, సత్తయ్య,జలగూడెం సుదర్శన్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ముబారక్, ఖదీర్,భార్గవ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, వక్ఫ్ బోర్డ్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహానేత సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు

- తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి, జనవరి16(జనంసాక్షి) :**కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత,విలువల వైతాళికులు పాలమూరు ముద్దుబిడ్డ కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే దివంగత సూదిని జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని తలకొండపల్లి మండల కేంద్రంలో డోకూర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద జైపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కేకును కట్ చేసి పంచిపెట్టి,ఘనంగా నిర్వహించారు.అనంతరం పండ్లు,అన్నదాన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించి కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని పేర్కొన్నారు. విలువలతో కూడిన రాజకీయాలను చేస్తూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,పిసిసి కిసాన్ సెల్ కార్యదర్శి డి.మోహన్ రెడ్డి,డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్,ఏఎంసి డైరెక్టర్ ఎండి అజీమ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,మాజీ ఎంపిటిసిలు రాములు,యాదయ్య,నాయకులు కండే ఓంకారం,ఆవంచ నరసింహారెడ్డి, జనార్ధన్ రెడ్డి,పబ్బతి వెంకటయ్య,తుమ్మ నరసింహ,బోల్ల యాదగిరి, మీసేవ మల్లేష్,పోతుగంటి గణేష్,రాజేందర్ నాయక్,సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది

- కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు ధర్నాను విజయవంతం చేయాలి



**చేవెళ్ల,జనవరి 17 (జనంసాక్షి) :** ఎన్నికల ముందు అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...రుణమాఫీపై మంత్రులది తలో తోక మాట సంబంధం లేని విధంగా కొనసాగుతుందని అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన రైతు నిరసన మహాధర్నాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. అదేవిధంగా రంగారెడ్డి వికారాబాద్ ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు సామాజిక, ఆర్థిక, దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోల్ల కృష్ణారెడ్డి, షాబా ద్ మాజీ ఎంపీపీ అవినాష్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ నాయకులు దేశమోళ్ల ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, యువజన విభాగం అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు మల్లా రెడ్డి, నరహరి రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శివా రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కావలి రవీందర్, మైనార్టీ నాయకులు అబ్దుల్ గని, ఆరిఫ్, నాయకులు కృష్ణ, శేఖర్ రెడ్డి, విఘ్నేష్ గౌడ్, మాధవ్ గౌడ్, మాధవ రెడ్డి, మాణిక్య రెడ్డి, మహేందర్, ఎల్లయ్య, రాజు, రాఘవేందర్ రెడ్డి, రామ్ ప్రసాద్, మల్లే ష్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రామచంద్ర ఆచూకీ లభిస్తే సమాచారం ఇవ్వండి



**యాలాల జనవరి 16 (జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని తులసి నగర్ వినాయక మందిరం సమీపంలో నివసిస్తున్న కొత్త రామచంద్ర తండ్రి మొగులప్ప వయసు 80 సంవత్సరాలు వృత్తి ఇంటి దగ్గరనే ఉంటాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి 8:30 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్ళొస్తానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. గత ఐదు నెలల క్రితం కొత్త రామచంద్ర భార్య మృతిచెందారు. మానసికంగా బాధతో మనస్థాపానికి గురై ఉన్నాడు. పట్టణంలో గాని, తాండూరు పరిసర ప్రాంత గ్రామాల్లో గాని, సంబంధిత బస్ స్టేషన్‌లో గాని తాండూరు రైల్వే స్టేషన్‌లో గాని కొత్త రామచంద్ర ఆచూకి లభించిన ఎడల వెంటనే 9440394715, 9848593009 శ్రీనివాస్ ప్రభుత్వ టీచర్, గణేష్ మందిరం తులసి నగర్ సాయిపూర్ పై అడ్రస్ గల నెంబర్ లకు ఫోన్ చేసి తెలుపగలరని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కోత్త రామచంద్ర ఆచూకీ లభిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తీసుకు వచ్చి సమాచారం ఇవ్వగలరని కోరారు.

# నేడు కొడంగల్‌లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

**కొడంగల్ ,జనవరి 16(జనంసాక్షి) :**యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ డా" యం. కృష్ణం రాజు ఆధ్వర్యంలో శుక్రవారం 17న కొడంగల్ పట్టణ కేంద్రంలో ఎస్బీఐ బ్యాంకు ఎదురుగా సిటిజన్ క్లబ్ ఆవరణలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలు డే అండ్ నైట్ నిర్వహించడం జరుగుతుంది కావున ఆసక్తి కలిగిన క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.

# కీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలి

- బహుమతి స్పాన్సర్ నీలం రమేష్
- మొదటి బహుమతిగా రూ. 30 వేలు స్పాన్సర్
- క్రికెట్ టోర్నీలో విజేతలకు మొదటి బహుమతి అందజేత



**యాచారం, జనవరి 16 (జనంసాక్షి):** యువత గెలుపు ఓటముల గూర్చి ఆలోచించకుండా క్రీడాస్ఫూర్తితో ఆడాలని మొదటి బహుమతి స్పాన్సర్ నీలం రమేష్ అన్నారు. మండల పరిధిలోని తాడిపర్తిలో సంక్రాంతి క్రీడల నేపథ్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో పలు జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నాయి. గురువారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో హోరాహోరీగా జరిగిన రసవత్తర పోటీలో రెబల్ రైడర్స్ జట్టు విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుచుకుంది. నీలం రమేష్ స్పాన్సర్ చేసిన రూ. 30 చెక్కును రెబల్ రైడర్స్ జట్టుకు అందజేశారు. క్రీడాకారులు చదువులతోపాటు క్రీడల్లో మరింత రాణించాలన్నారు. క్రీడల్లో గెలపోటములు సమానంగా భావించి క్రీడా స్ఫూర్తిని స్వీకరించాలన్నారు. క్రీడలను క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు తగిన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# తుంకి భిక్షపతి కుటుంబానికి స్ఫూర్తి అసోసి యేషన్ సభ్యులు ఆర్థిక సాయం



**శామీర్‌పేట్, (జనంసాక్షి) :**మజీద్ పూర్ గ్రామంలో గురువారం రోజు మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకిబిక్షపతి తల్లి తుంకి మల్లమ్మ వయసు 90 సంవత్సరాలు వయోభారంతో మరణించారు. నూతనంగా ఏర్పాటైన స్ఫూర్తి అసోసియేషన్ సభ్యులు తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు 5,000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అంత్యక్రియల కోసం అందచేశారు. ఈ కార్యక్రమంలో తుంకి వెంకటేష్ (ఆర్టీసీ) జీడిమెట్ల మల్లేష్ , తుంకి వెంకటేష్, తుంకి మల్లేష్(పోలీస్), అంతాయిపల్లి నాగేష్, అన్నంగల్ల మహిపాల్, తుంకినరసింహ, తుంకి బాబు, తుంకి కుమారస్వామి, తుంకి వెంకటేష్, తుంకి కుమార్ (మాజీఉప సర్పంచ్) ఉద్దమరి వెంకటేష్,అంతాయి పల్లి నరసింహారావు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలి




### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**లబ్ధిదారుల ఎంపిక కొరకు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలులోకి తెస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు , ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి జాబితా తయారు చేయాలని పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి.రాంబాబుతో కలిసి వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ కార్యక్రమాలపై మండల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.లబ్ధిదారుల ఎంపికలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో ఎంపీడీవోలకు లాగిన్ లో లబ్ధిదారుల వివరాలు పంపించడం జరిగిందని, ఆ లబ్ధిదారులకు బ్యాంకు ఖాతా నెంబర్ల వివరాలు జాగ్రత్తగా పరిశీలించి ఇచ్చిన లాగిన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు.రైతు భరోసాలో లబ్ధిదారుల వివరాలు వ్యవసాయ శాఖ అధికారులతో రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేసి సాగుకు యోగ్యం కానీ భూములను గుట్టలు, వెంచర్లు, భూసేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు,రహదారులు కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు.

సాగుకు యోగ్యంగా ఉండే భూములను జాబితా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు.రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలు నమోదు చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల సర్వే జిల్లాలో పూర్తయిందని, అర్హులైన వారి పథకం అందెలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులు ఎంపిక పూర్తయిన చోట్ల వారికి కేటాయించడం జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక జరగని చోట ఎంపిక చేసి అందజేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారుల ప్లాట్లను అసంపూర్తిగా కట్టిన ఇండ్లను గుర్తించి పథకం అమలయ్యేలా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ఘనంగా ఉండాలని, మండల అధికారులు కూడా ఏర్పాట్లపై శాఖల వారీగా చేయాల్సిన పనులపై చర్చించారు. 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని, అలాగే 21 నుండి జరిగే గ్రామసభలు కూడా ఒక పెద్ద గ్రామపంచాయతీ, ఒక చిన్న గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించేలా చూడాలని, నాలుగు పథకాలలోని లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో వివరించాలని అన్నారు.లబ్ధిదారుల పేర్లను కూడా ప్రదర్శించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందరికీ అందేలా చూడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, హౌసింగ్ పీడీ ధర్మారెడ్డి, డిపిఓ నారాయణరెడ్డి, డిడబ్ల్యూఓ నరసింహారావు, సివిల్ సప్లై డి.రాజేశ్వర్, డిఎండబ్ల్యూ జగదీష్ రెడ్డి, అగ్రికల్చరల్ ఏడి శ్రీధర్ రెడ్డి, డిస్టిక్ సర్వే ఆఫీసర్ వై.శ్రీనివాస్ రెడ్డి,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పసుపు బోర్డుతో రైతు ఇంట్లో సంబరాలు



**ఆర్మూర్ (జనంసాక్షి) :** ఇందూరు రైతుల కోరిక మేరకు పసుపు బోర్డు ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్‌కు 'బిజెపి ఎన్ఆర్ఐ ఎడి సెల్ దుబాయ్' తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డికింది సుమన్ మాట్లాడుతూ.. ఆనాడు పసుపు బండారి కోసం మల్లన్న దేవుడు ఏడు సముద్రాలు దాటి పసుపు బంగారాన్ని ఎలాగయితే తెచ్చాడో.. అదేవిధంగా ఈనాడు పసుపు రైతుల కోసం అహర్నిశలూ పోరాడి ధర్మపురి అరవింద్ కూడా పసుపు ప్రత్యేక బోర్డును ఇందూరు గడ్డపై నామకరణం చేశారని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో పసుపు రైతు ఇంట్లో సంబరాలు జరుగుతున్నాయని తెలిపారు.

# జైపాల్ రెడ్డికి ఘన నివాళులు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** మాజీ కేంద్ర కేబినెట్ మంత్రి "అత్యుత్తమ పార్లమెంటేరియన్" అవార్డు గ్రహీత కీర్తిశేషులు ఎస్ జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి స్ఫూర్తి స్థల్ వద్ద జైపాల్ రెడ్డి సమాధిని సందర్శించారు. పూలమాల సమర్పించి, ఆయనకు ఘనమైన శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో అమూల్యమైన సేవలను అందించిన ఘనత వహించారని, నైతిక విలువలకు కట్టుబడి పనిచేసిన మహానీయుడని తెలిపారు. ఆయన చూపిన మార్గం స్ఫూర్తిగా ఉండాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

# జెన్కో ఏఈ మధుసూదన్‌కు సన్మానం



**కేశంపేట, జనవరి 16 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లె అంజయ్య సువర్ణ దంపతుల కుమారుడు పల్లె మధుసూదన్ తెలంగాణ జెన్కోలో అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉద్యోగాన్ని సంపాదించాడు. పల్లె మధుసూదన్ ను మండల మాజీ జెడ్పీటిసి పల్లె నర్సింగ్ రావ్ శాలువాతో సత్కరించారు. మధుసూదన్ గ్రామానికి మరింత పేరు తేవాలని నర్సింగ్ రావ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, కంచుకోట దశరథ్ , కొల్లూరు శేఖర్ , శ్రీశైలం యాదవ్, అరవింద్ , సురేష్ యాదవ్, అసిఫ్ పాల్గొన్నారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్



**రాజేంద్రనగర్,జనవరి16(జనం సాక్షి) :** గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి జరగవలసిన ఏర్పాట్లపై గురువారం నూతన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ , వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన ప్రమాణ స్వీకారానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్ కాలే యాదయ్య లు విచ్చేయుచున్న సందర్భంగా పగడ్బందీ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, కమిటీ డైరెక్టర్లు ఓం ప్రకాష్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య రక్తదాన శిబిరాలను విజయవంతం చేయండి

**కేశంపేట, జనవరి 16 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని లేమామడి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు గ్రామ మాజీ సర్పంచ్ యం. శ్రీశైలం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత వైద్య, రక్తదాన శిబిరంలో గ్రామస్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శ్రీశైలం గౌడ్ కోరారు.

# నిరుపేదల సంక్షేమం భారతీయ జనతా పార్టీ ఆశయం

### బిజెపి నేత అజిత్



**శేరిలింగంపల్లి, జనవరి 16 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో సామాన్యుడి కేంద్రంగా నిజాయితీతో కూడిన పరిపాలనను అందించడంతోపాటు రాష్ట్రంలోని నిరుపేద వర్గాల సమాచారం సేకరించి వారి సంక్షేమానికి నిర్ణయాత్మకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ... రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని మరే రాష్ట్రం చేరుకోలేనంతగా అభివృద్ధి పథం వైపు నడిపించాలన్నదే ప్రస్తుత భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎజెండా అని శేరిలింగంపల్లి సీజర్ బిజెపి నాయకులు అజిత్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర బిజెపి సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ జి ని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు, పార్టీ బలోపేతం, నిర్మాణాత్మక చర్యల గురించి బద్రితో చర్చించినట్లు అజిత్ వివరించారు. ఇందులో భాగంగా మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పార్టీలు ఆచరణ సాధ్యంకాని హామీలను ప్రజల పైకి వెదజల్లుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని, ఇలాంటి నాయకులను రాజకీయంగా ఎదగకుండా... నిరుపేదల జీవితాలతో చెలగాటం ఆడకుండా ప్రజలు సరైన నాయకుడిని ఓట్లేసి గెలిపించుకోవాలని అజిత్ పిలుపునిచ్చారు. గులాబీ పార్టీది కుటుంబ పాలన అయితే... కాంగ్రెస్ పార్టీది 'కలగూర గంప' పార్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సామాన్యుడి కేంద్రంగా పరిపాలన సాగాలని, ఇదే విషయాన్ని నాడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ వివరించి చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుత బిజెపియేతర రాజకీయ పార్టీలు విలువలకు పాతరేస్తూ ఒకసారి ఎమ్మెల్యేగా గెలిస్తే 10 తరాలకు సరిపోయేంత దోచుకోవడం పరమావధిగా మార్చుకున్నారని, ఈ పద్ధతి మారాల్సిందేనని అజిత్ పునరుద్ఘాటించారు. దేశ సమగ్రత, నిరుపేదల సంక్షేమం, శాంతిభద్రతలు, జవాబుదారీతనంతో కూడిన పరిపాలనను అందించాలన్నదే భాజపా అంతిమ లక్ష్యం అని, ప్రజలు వాస్తవాలను గుర్తించి తమ మేలుకోరే రాజకీయ పార్టీని ఆదరించి పరిపాలించే అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.